క్లుప్తంగా

హైవేపై గుంతల పూడ్చివేత



హైవేపై ఏర్పడిన గుంతను పూడ్చుతున్న దృశ్యం

సాక్షి ఎఫెక్ట్..

నర్సాపూర్: హైవేపై ఏర్పడిన గుంతకు మరమ్మతులు చేయించారు. సాక్షిలో ఈనెల 6న హైవేపై గుంతతో ఇబ్బందులు కథనానికి మున్సిపాలిటీ అధికారులు స్పందించారు. మిషన్ భగీరథ పథకం కాంట్రాక్టు సంస్థతో జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతకు మరమ్మతులు చేశారు.

ఆపదలో షీ టీమ్స్ సాయం పొందండి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఐ

కొల్చారం(నర్సాపూర్): మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన షీ టీమ్స్ సహాయాన్ని తీసుకొని ప్రతి ఒక్కరూ రక్షణ పొందాలని ఎస్ఐ మహమ్మద్ గౌస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు షీ టీమ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారి నుంచి కాపాడేందుకు షీ టీమ్స్ పని చేస్తున్నాయని పేర్కొన్నారు.

ఈత మొక్కలు నాటిన ఎక్సైజ్ అధికారులు



భాగీర్థపల్లిలో ఈత మొక్కలు నాటుతున్న ఎక్సైజ్ అధికారులు

చిన్నశంకరంపేట(మెదక్): స్వచ్ఛమైన కల్లును అందించేందుకు ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో ఈత మొక్కలను నాటినట్లు రామాయంపేట ఎక్సైజ్ సీఐ నరేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం చిన్నశంకరంపేట మండలం భాగీర్థపల్లిలో గౌడ సంఘం సభ్యులతో కలిసి యోటికాలువ కట్టకు 500 ఈత మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎక్సైజ్‌శాఖ ఎస్ఐ సిద్దార్థ, చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, గౌడ సంఘం అధ్యక్షుడు నరేష్‌గౌడ్, కిష్టాగౌడ్, సంతోష్‌గౌడ్ పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ



విద్యార్థులకు నోట్‌బుక్స్ అందిస్తున్న ట్రస్ట్ సభ్యులు

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని ధరిపల్లి జెడ్పీపాఠశాల విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన హర్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ సంస్థ ప్రతినిధులు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.గురువారం నిర్వహించిన కార్యక్రమంలో 10వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు నోట్‌బుక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు రవి నాయక్, హెచ్ఎం శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానించిన మంజుల

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట ప్రాథమిక పాఠశాలలో గురుపౌర్ణమి సందర్భంగా బీజేపీ మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు మంజుల ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పశువుల దొంగల రిమాండ్

శివ్వంపేట(నర్సాపూర్): పశువులను అపహరిస్తున్న ఇద్దరు దొంగలను ఆరెస్టు చేసినట్టు ఎస్ఐ మధుకర్‌రెడ్డి తెలిపారు. జిన్నారం మండలం హందూర్‌కు చెందిన అఖిలేష్, చిట్కుల్ గ్రామానికి చెందిన అరుణ్‌గౌడ్ శివ్వంపేట, లచ్చిరెడ్డిగూడంలో పశువులను చోరీ చేసినట్లు చెప్పారు. వారి నుంచి చోరీకి గురైన పశువులను స్వాధీనం చేసుకుని నిందితులను ఆరెస్టు చేసి నర్సాపూర్ కోర్టులో రిమాండ్ చేసినట్లు చెప్పారు.

స్తంభాలు సరే.. తీగలేవి..?

- అలంకార ప్రాయంగా కరెంట్ స్తంభాలు
- శిథిలావస్థలో ఉన్నవి 290
- 12 గ్రామాల్లో ఇబ్బందులు
- తరచూ కాలిపోతున్న మోటార్లు



టి.లింగంపల్లిలో అలంకారప్రాయంగా మారిన విద్యుత్ స్తంభాలు

రేగోడ్(మెదక్): మండల పరిధిలో విద్యుత్ స్తంభాలు అలంకారప్రాయంగా ఉన్నాయి. మోటార్లు తరచూ కాలిపోతుండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో 18 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇందులో సుమారు 12 గ్రామాలు, తండాల్లోని శివారు వ్యవసాయ భూముల్లో పంటల సాగు కోసం విద్యుత్ స్తంభాలు వేశారు. మూడు నెలలు కావస్తున్నా ఇంకా స్తంభాలకు తీగలు బిగించలేదు. ఈ విషయమై పలుమార్లు అధికారులను విన్నవించినా పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. స్తంభాలకు తీగలు లేకపోవడం వల్ల బోరుమోటార్ల కనెక్షన్లు చెట్లకు, కర్రలకు వేయడంతో మోటార్లు కాలిపోతున్నాయని, దాంతో ఆర్థికంగా నష్టపోతున్నామని వారు చెబుతున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో సుమారు 290 స్తంభాలు శిథిలావస్థలో ఉన్నాయని సమాచారం. పాడైన స్తంభాలు ఎప్పుడు పడిపోతాయోనని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు మూడొందల స్తంభాలు అవసరం ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు. రైతుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతున్నా.. కరెంట్ సమస్యతో అవస్థలు పడుతున్నారు. కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

తీగలు బిగించాలి



విద్యుత్ స్తంభాలు వేసి చాలా రోజులైంది. ఇంకా తీగలు బిగించలేదు. అడిగితే పట్టించుకోవడం లేదు. తీగలు లేకపోవడం వల్ల మోటార్ల కనెక్షన్ తీగలు కర్రలకు బిగించడంతో పలు సందర్భాల్లో మోటార్లు కాలిపోతున్నాయి. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

–భస్వరాజ్, రైతు టి.లింగంపల్లి

త్వరలో తీగలు బిగిస్తాం:

సుమారు 12 గ్రామాల్లోని వ్యవసాయ భూముల్లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశాం. వాటికి ఇంకా తీగలు బిగించలేదు. త్వరలో వాటిని బిగించి విద్యుత్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం. మొత్తం 590 స్తంభాలు కావాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం.

–యాసిన్ అలీ, ఏఈ

పప్పు దినుసుల సాగుకు ప్రోత్సాహం

వ్యవసాయాధికారి రాజేశ్



ఉచిత విత్తనాలు అందజేస్తున్న ఏఓ

అల్లాదుర్గం(మెదక్): పప్పు దినుసుల సాగును పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా విత్తనాలు అందిస్తున్నట్లు వ్యవసాయాధికారి రాజేశ్ చెప్పారు. గురువారం అల్లాదుర్గం రైతు వేదికలో ఆహార భద్రత పథకం కింద రైతులకు వినుము, కంది విత్తనాలు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార ధాన్యాల సాగును ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రైతులకు ప్రతిసారి విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంట మార్పిడితో యూరియా వాడకం తగ్గుతుందన్నారు. ఆహార ధాన్యాల కొరత ఏర్పడకుండా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. రైతులు పప్పు దినుసులు సాగు చేస్తే దిగుబడి పెరుగుతోందని, మద్దతు ధరలు సైతం లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ నవీన్, రాజు, అమృత్ తదితరులు పాల్గొన్నారు.

ఈజీఎస్ పనులపై తనిఖీలు

పెద్దశంకరంపేట(మెదక్): సోషల్ ఆడిట్‌లో భాగంగా మండలంలోని ఆయా గ్రామాలలో డీఆర్పీలు ఆయా గ్రామాలలో నిర్వహించిన ఉపాధిహామీ పనులపై తనిఖీలు నిర్వహిస్తున్నారు. గురువారం మల్కాపూర్ తదితర గ్రామాలలో డీఆర్పీలు ఈజీఎస్ నిధులతో చేపట్టిన పశువుల షెడ్లు, తొట్లు, ఫిష్‌పాండ్స్, రహదారి పనులపై పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. త్వరలో మండల కేంద్రంలో సోషల్ ఆడిట్ సభను నిర్వహించనున్నారు.

ఓటీపీలు చెప్పవద్దు

ఎస్‌బీఐ మేనేజర్ పవన్‌కుమార్



అవగాహన కల్పిస్తున్న పవన్‌కుమార్

కౌడిపల్లి(నర్సాపూర్): గుర్తుతెలియని వ్యక్తులకు, సంస్థలకు మన బ్యాంక్ అకౌంట్ నంబర్, ఓటీపీలు చెప్పవద్దని స్థానిక ఎస్‌బీఐ మేనేజర్ పవన్‌కుమార్ తెలిపారు. గురువారం బ్యాంక్ ఆవరణలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో ఖాతాదారులు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి ఒక్కరు డిజిటల్ లావాదేవీలు చేస్తున్నారని చెప్పారు. గూగుల్ పే, ఫోన్‌పేతోపాటు ఆన్‌లైన్ లావాదేవీలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. బ్యాంక్ ఖాతానంబర్, ఓటీపీలు ఇతరులకు చెప్పవద్దన్నారు. ఏపీకే లింక్‌లు, గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు, మెసేజ్‌లు ఓపెన్ చేయవద్దని, ఓపెన్ చేస్తే మోసపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

బాలల సంరక్షణపై అవగాహన



అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

మెదక్ కలెక్టరేట్: జిల్లాలో ఆరు రోజులుగా నిర్వహిస్తున్న చైల్డ్ ప్రొటెక్షన్, లీగల్ అవేర్‌నెస్ క్యాంపెయిన్ కార్యక్రమం గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో విజయవంతమైనట్లు సోషల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత తెలిపారు. ప్లాన్ ఇండియా, మెదక్ జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం సంయుక్తంగా నిర్వహిస్తున్న క్యాంపెయిన్ కార్యక్రమం సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొదటి రోజు అడిషనల్ కలెక్టర్ నగేష్ చేతుల మీద ఫ్లాగ్ ఆఫ్ తో ఈ కార్యక్రమం మొదలైనట్లు తెలిపారు. జిల్లాలో మెదక్, హవేళీఘనపూర్, చిన్నశంకరంపేట, నర్సాపూర్, రామాయంపేట, మండలాల్లో పిల్లల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. ఈ ఆరురోజుల కార్యక్రమాలలో ఐసీడీఎస్ సిబ్బంది, చైల్డ్ లైన్ సిబ్బంది, పోలీస్ శాఖ, విమెన్ ఎంపవర్మెంట్ సిబ్బంది, టీచర్లు, షీటీం, భరోసా, గ్రామ పంచాయతీ సెక్రటరీలు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమం పండుగ వాతావరణంలో నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ వెంకటరమణ, ప్లాన్ ఇండియా సిబంది రాహుల్, సుజాత రాజ్, వెంకట్, భార్గవి, రవి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్



వెల్మకన్న ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

కౌడిపల్లి(నర్సాపూర్): ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించేందుకు పీఆర్‌టీయూ కృషి చేస్తుందని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్ తెలిపారు. గురువారం మండలంలోని కౌడిపల్లి, వెల్మకన్న, కన్నారం, కంచన్‌పల్లి తదితర పాఠశాలలో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పీఆర్‌టీయూ ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తుందని చెప్పారు. ఉపాధ్యాయులు సర్వీస్‌రూల్స్, హెల్త్‌కార్డులు, మెరుగైన పీఆర్సీ, పెండింగ్ బిల్లుల సాధనకై రాజీలేని పోరాటం చేస్తూ పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షుడు మహేందర్, సంఘం ప్రతినిధులు పూర్ణచందర్, నవాజ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఇందిరా మహిళా శక్తి సంబరాలు**

హవేళీఘణాపూర్(మెదక్): తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు గురువారం మెదక్ మండలం పాతూర్, రాజ్‌పల్లి గ్రామాల్లో కళాప్రదర్శనలు నిర్వహించారు. ఇందిర మహిళా శక్తి పథకాలపై ఆటపాటలతో విస్తృత ప్రచార నిర్వహించారు. టీం లీడర్ కృష్ణ మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం చేపట్టిన ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా ప్రభుత్వం అందించనున్న తోడ్పాటుతో ప్రతి మహిళ వివిధ వ్యాపార రంగాలను చేపట్టాలన్నారు. మహిళా సాధికారిత సాధించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని చెప్పారు.

◆ **ఆంజనేయుని విగ్రహం ఊరేగింపు**



రేగోడ్(మెదక్): మండల కేంద్రమైన రేగోడ్‌లో గురువారం ఆంజనేయుని ఉత్సవ విగ్రహాన్ని ఘనంగా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. దాత వట్‌పల్లి ఏఎంసీ డైరెక్టర్ శ్రీధర్‌గుప్తా దంపతుల సహకారంతో ఈ ఆంజనేయుని విగ్రహాన్ని వీరహనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచారు. కార్యక్రమంలో పూజారులు మహేశ్, విఠల్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, యూత్ నాయకులు కృష్ణ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

◆ **ఎస్టీ హాస్టల్ ఇనుప సామాను వేలం**

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట ఎస్టీ హాస్టల్‌లో పేరుకుపోయిన ఇనుప సామాను వేలం వేశారు. గురువారం వార్డెన్ దర్శన్, జీపీ ఈఓ ప్రదీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేలం పాటలో రుద్రారం గ్రామానికి చెందిన స్వామి అత్యధికంగా వేలం పాటను రూ.71 వేలకు పాడి ఇనుప సామను కొనుగోలు చేశాడు.

◆ **వినియోగదారుల చెంతకు ఎస్‌బీఐ**

మనోహరాబాద్(తూప్రాన్): వినియోగదారుల చెంతకు మా సేవలు ఉండేలా పాటు పడుతున్నామని ఉమ్మడి మెదక్ జిల్లా మేనేజర్ అమరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కాళ్లకల్‌లో ఎస్‌బీఐ వినియోగదారుల సేవా కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న బ్యాంకు వద్దకు వెళ్లడగానికి సేవాదారులకు ఇక్కట్లు పడుతుండటంతో వారికి అందుబాటులో వినియోగదారుల సేవా కేంద్రాన్ని ప్రారంభించి సేవలను కొనసాగిస్తామన్నారు. ఆయన వెంట కాళ్లకల్ ఎస్‌బీఐ మేనేజర్ నాగదీప్తి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

కొల్చారం(నర్సాపూర్): నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ వరంలాంటిదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని రంగంపేటలో వివిధ గ్రామాలకు చెందిన 22 మందికి రూ.9.50 లక్షల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రమేష్ కుమార్, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు సంతోష్ రావు, నాయకులు నరేందర్ రెడ్డి, వేమారెడ్డి, సంతోష్‌కుమార్, కాశీనాథ్, రవితేజ రెడ్డి పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రూ.8.50 లక్షల చెక్కులను గురువారం ఎమ్మెల్యే సునీతారెడ్డి అందజేశారు కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, నాయకులు అశోక్‌గౌడ్, మన్సూర్, చంద్రగౌడ్, మహేందర్‌రెడ్డి, యాదగౌడ్, నాగేశ్వర్‌రావు, నర్సింగరావు, శ్రీశైలంయాదవ్, శేఖర్‌గౌడ్, నరేందర్, రాములుగౌడ్, తదితరులు ఉన్నారు.

నర్సాపూర్‌లో...

నర్సాపూర్: నర్సాపూర్, కౌడిపల్లి, వెల్దుర్తి మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందచేశారు. ఆమె వెంట బీఆర్‌ఎస్ నాయకులు శేకర్, అశోక్‌గౌడ్, సత్యంగౌడ్, భిక్షపతి, వెంకటేశ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ఎస్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఫణికుమార్



ఎస్టీ గురుకులంలో మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్, విద్యార్థులు

కౌడిపల్లి(నర్సాపూర్): పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎస్టీ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఫణికుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని ఎస్టీబాలుర గురుకులంలో గురువారం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి 150 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ మంజుల, సునంద, ఉపాధ్యాయులు భరత్, కొండల్‌రెడ్డి, భవాని, ధర్మరాజు, ఉదయ్, దీక్ష, శివకుమార్, విజయ, స్రవంతి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ మన్నె కులం సర్టిఫికెట్ ఇవ్వండి

తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న మన్నె కులస్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): తమకు ఎస్సీ మాలకు బదులుగా ఎస్సీ మన్నె కులధ్రువీకరణ పత్రం అందజేయాలని ఎస్సీ మన్నె కులసంఘం మండల అధ్యక్షుడు భూమయ్య కోరారు. గురువారం సలాబత్‌పూర్ ఎస్సీ మన్నె కులస్తులతో కలిసి తహసీల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణలో భాగంగా ఎస్సీ మన్నె కులానికి గ్రూప్1(44)గా గుర్తించిందన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, కిషోర్, దశరత్ తదితరులు పాల్గొన్నారు.

రోబోటిక్స్ అకాడమీపై శిక్షణ



కొల్చారంలో శిక్షణ పొందిన విద్యార్థులతో సంస్థ ప్రతినిధులు

కొల్చారం(నర్సాపూర్): కొల్చారం, రంగంపేట ఉన్నత పాఠశాల 7, 8 ,9 తరగతి విద్యార్థులకు మెదక్ జిల్లా సోహం అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో రోబోటిక్స్ ఇన్ అకడమిక్స్ -2025-26 విద్యా సంవత్సరానికి గాను గురువారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు రోబోటిక్స్ ప్రాథమిక సూత్రాలను నేర్పించారు. అనంతరం విద్యార్థులకు రోబోటిక్స్ కిట్లను, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 400 పాఠశాలల్లో 69,647 పాఠశాల విద్యార్థులకు, 3,392 మంది డిగ్రీ విద్యార్థులకు రోబోటిక్స్‌పై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ రావు, హెచ్ఎం ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు రోబోటిక్స్‌పై శిక్షణ

మెదక్ కలెక్టరేట్: పాఠశాలల్లో రోబోటిక్స్ శిక్షణను విజయవంతంగా నిర్వహించడంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ నిపుణులు కీలక పాత్ర పోషించారని ప్రిన్సిపాల్ హుస్సేన్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, జెడ్పీహెచ్ఎస్ మాచవరం, జెడీహెచ్ఎస్ కొల్చారం, జెడ్పీహెచ్ఎస్ రంగంపేటలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. రోబోటిక్స్ ఇన్ అకాడమిక్స్ శిక్షణలో భాగంగా డిగ్రీ విద్యార్థులు తమ గైడెన్స్‌తో పాఠశాల విద్యార్థులకు సాంకేతిక విజ్ఞానాన్ని అందించడానికి వినూత్న కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

ఘనంగా గురుపౌర్ణమి

జిల్లావ్యాప్తంగా గురుపౌర్ణమి వేడుకలను ప్రజలు వైభవంగా నిర్వహించారు. గురువారం ఉదయం నుంచే ఆలయాల వద్ద భక్తుల సందడి నెలకొంది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో వ్యాసమహర్షి జయంతి ఉత్సవాలను నిర్వహించారు. విద్యార్థులు గురువులను సన్మానించారు. వివిధ పార్టీల ఆధ్వర్యంలో రాజకీయ నాయకులు వారి గురువులను సన్మానించారు.



పాపన్నపేటలో సాయిబాబా విగ్రహానికి క్షీరాభిషేకం



మెదక్‌లోని శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో గురుపౌర్ణమి వేడుకలు



రామాయంపేటలో ఉపాధ్యాయులను సన్మానించిన చిన్నారులు



శివ్వంపేట: గురుపీఠంలో ఎమ్మెల్యే సునీతా రెడ్డి, తదితరులు



కర్నాల్‌పల్లి సాయిబాబ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న పూజారులు



తూప్రాన్: శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయంలో చండీయాగం



నర్సాపూర్‌లో గురువులను సన్మానిస్తున్న బీజేపీ అధ్యక్షుడు మల్లేష్‌గౌడ్ తదితరులు



చిన్నశంకరంపేట సాయిబాబా ఆలయంలో హారతి కార్యక్రమం



శివ్వంపేటలోని బగలాముఖీ శక్తిపీఠంలో భక్తజనం